ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, జనవరి 8, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 5

శక సంవత్సరం – 1935, పుష్యం – 18

WEDNESDAY, THE 8th JANUARY, 2014

13 L.A. XII - III SESSION, VOL— VI No. - 5

18 - Paush, 1935 - S.E.

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
ఉప సభాపతి	:	శ్రీ మల్ల భట్టి విక్రమార్క
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. కిష్టా రెడ్డి శ్రీ జి. వెంకట శేషు శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ కె. రాజ్ కుమార్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీమతి ఆర్. వనితా రాణి శ్రీ పి. నరసింహ శ్రీ బి. కములాకర్ డా.(శ్రీమతి) వై. కామేశ్వరి శ్రీ ఇ. సంజీవ రావు శ్రీ కె. వెంటేశ్వర రావు శ్రీ డి. జగన్ మోహన్ రావు శ్రీ బి. ప్రభాకర రావు శ్రీమతి కె. భారతి శ్రీమతి డి. విజయ కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)

(12వ సమావేశపు మూడవ సమావేశము : పదకొండవరోజు)

బుధవారము, జనవరి 8, 2014

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. సభా కార్యక్రమము
4. సభా కార్యక్రమము
5. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (మొదటి రోజు)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, జనవరి 8, 2014

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

(సభ సమావేశమైన వెంటనే కొందరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "సేవ్ ఆంధ్రప్రదేశ్" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" "మన ఆంధ్రప్రదేశ్‌ను సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "జై సమైక్యాంధ్ర" "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" అంటూ, తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు తెలంగాణా ప్రాంత సభ్యులు మరియు తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన కొందరు సభ్యులు "జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు సభా సమయాన్ని ఉపయోగించుకోండి. Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats.

(వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన సీమాంధ్ర సభ్యులు "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు కొనసాగించారు)

దయచేసి చర్చలో పాల్గొనండి.

(అంతరాయం కొనసాగింపు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

ఈనాటి వాయిదా తీర్మానాలు :

(1) సమైక్యాంధ్ర, తెలంగాణ ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీ ఎ. శ్రీహరి ప్రసాద్ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(2) రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని కోరుతూ శాసనసభలో తీర్మానం చేయుట గురించి శ్రీమతి వై.ఎన్. విజయమ్మ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(3) మహబూబ్‌నగర్ జిల్లాలో పాలెం వద్ద జరిగిన బస్సు ప్రమాదం మరియు బాధితులకు నష్టపరిహారం చెల్లించుట గురించి చర్చను కోరుతూ శ్రీ జి. మల్లేష్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(అంతరాయం కొనసాగింపు)

సభా సమయాన్ని ఉపయోగించుకోమని ఇన్ని సందర్భాల్లో మిమ్మల్ని కోరుతున్నాం, మీ ఆవేదన, అభిప్రాయాలను మీరు చర్చలో పాల్గొని వ్యక్తపరచండి, మాట్లాడేందుకు మీకు అవకాశం ఇస్తున్నాం, తగినంత సమయం ఇస్తామని కూడా హామీ ఇస్తున్నాం, దయచేసి చర్చలో పాల్గొని మాట్లాడండి. Please go back to your seats. You must co-operate. Please co-operate. Please co-operate. Please go back to your seats. ఇన్ని రోజులు మనం ఈ విధంగా సమయాన్ని వృధా చేసుకుంటే ఎవరికీ ఉపయోగం ఉండదు, ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి, దయచేసి చర్చలో పాల్గొనండి, మీ అభిప్రాయాలను వ్యక్తపరచండి. Please go back to your seats. I request the Floor Leaders to advise their members.

(Interruptions)

ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ప్రక్కన పెట్టి మనం చర్చకు సమయం కేటాయించుకున్నాం, దయచేసి చర్చలో పాల్గొని మాట్లాడండి.

(Interruptions)

This is not correct.

The House is adjourned for one hour.

(The House then adjourned at 9.05 A.M)

ఉ.11.00

(విరామానంతరం సభ తిరిగి ఉదయం గం. 11.06 నిమిషాలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమము

(సభ ప్రారంభమైన వెంటనే వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు "జై సమైక్యాంధ్రప్రదేశ్" "సేవ్ ఆంధ్రప్రదేశ్" "మన ఆంధ్రప్రదేశ్‌ని సమైక్యంగా ఉంచాలి" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అని రాసి ఉన్న పేపర్ ప్లకార్డ్‌లు చేబూని స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "జై సమైక్యాంధ్ర" "జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు.)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరుకుని "జై సమైక్యాంధ్ర" "జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు.)

(ఇదే సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొందరు సభ్యులు "జై తెలంగాణా" అని నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ः సభను సజావుగా నడిపేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నామండీ. అందుకు మీరు కూడా సహకరించాలి. దయచేసి మీరు మీ స్థానాల్లో కూర్చొని చర్చల్లో పాల్గొనండి. దయచేసి సహకరించండి. సభా సమయాన్ని మీరు ఉపయోగించుకోండి. ప్రతిరోజూ ఈ విధంగా మనం సభను నడుపక పోతే, మనం ఎవరికి న్యాయం చేసినట్లు చెప్పండి? దయచేసి మీరు మీ స్థానాల్లో కూర్చొని చర్చకు సహకరించండి.

(అంతరాయం)

మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీ అభిప్రాయాలను, మీ మనోభావాలను సభలో వ్యక్తం చేయండి. మీ ప్రజలకు న్యాయం జరిగే అంశం పైనే చర్చించండి.

(నినాదాలు కొనసాగింపు)

ఇది సబబు కాదండీ. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్నా మీరు సభకు సహకరించకపోవడం ఏమాత్రం కూడా కరెక్ట్ కాదు.

(నినాదాల కొనసాగింపు)

దయచేసి సహకరించండి. Please go back to your seats. This is not appropriate. సభా గౌరవాన్ని, మర్యాదని కాపాడాల్సిన బాధ్యత కూడా మీపైన ఉంది. ఈ విధంగా మీరు ప్రవర్తిస్తే మాత్రం సభను మనం సజావుగా జరుపుకోలేం. This is not at all appropriate.

(నినాదాల కొనసాగింపు)

The House is adjourned for One Hour at 11.08 a.m.

(The House then adjourned for One Hour at 11.08 a.m.)

(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం. 01.28 నిమిషాలకు సమావేశమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమము

(సభ ప్రారంభమైన వెంటనే తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొందరు సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి 'జై తెలంగాణా ', 'జై తెలంగాణా ' అంటూ నినాదాలు చేయసాగారు.)

(వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు 'జై సమైక్యాంధ్రప్రదేశ్' 'సేవ్ ఆంధ్రప్రదేశ్' 'మన ఆంధ్రప్రదేశ్‌ని సమైక్యంగా ఉంచాలి' 'సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి' అని రాసి ఉన్న పేపర్ ప్లకార్డ్‌లు చేబూని స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని 'జై సమైక్యాంధ్ర' 'జై జై సమైక్యాంధ్ర' అంటూ నినాదాలు చేయసాగారు.)

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు 'కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి' 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి' అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరుకుని 'జై సమైక్యాంధ్ర' 'జై జై సమైక్యాంధ్ర' అంటూ నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: అనేక సందర్భాల్లో మిమ్మల్నందర్నీ ప్రత్యేకంగా మీ స్థానాల్లో కూర్చొని చర్చించమని కోరడం జరిగింది. దయచేసి సహకరించండి. సభా సమయాన్ని ఉపయోగించుకోండి. I request all the Members to please cooperate. దయచేసి సహకరించండి. Please cooperate.

(నినాదాలు కొనసాగింపు)

Please cooperate. I once again request the Members to please cooperate. Go back to your seats. Please cooperate. దయచేసి సహకరించండి. I request the members to please resume your seats. దయచేసి మీ స్థానాల్లో మీరు కూర్చోండి.

(నినాదాలు కొనసాగింపు)

(ఈ సందర్భంలో కొందరు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'We want voting, we want voting' అంటూ పదే పదే నినాదాలు చేయసాగారు.)

అనేక సందర్భాల్లో సభలోనూ, నా ఛాంబర్‌లో జరిగిన ప్రతి మీటింగ్‌లోనూ మిమ్మల్ని సభను సజావుగా జరిపేందుకు సహకరించ వలసినదిగా రిక్వెస్ట్ చేయడం జరిగింది. దయచేసి సహకరించండి. ఇప్పటికే చాలా రోజులు వృధా అయిపోయాయి.

(తిరిగి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'We want voting, we want voting' అంటూ నినాదాలు కొనసాగించారు.)

అవునండీ. మీరు దయచేసి సహకరించండి. మీరూ చర్చల్లో పాల్గొనండి. Yes, Minister for Finance.

ము.1.30

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, గడిచిన అనేక రోజుల నుంచి రాష్ట్రపతి ఆమోదంతో కేంద్ర ప్రభుత్వం నుంచి శాసనసభకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ ముసాయిదా బిల్లుపైన చర్చ జరపడానికి బీ.ఏ.సీ.లో అన్ని శాసనసభాపక్ష నాయకులు, వారి ప్రతినిధుల సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ముసాయిదా బిల్లుపై చర్చించి, మన రాష్ట్ర ప్రజానీకం మనోభావాలకు అద్దం పట్టే విధంగా ఆయా ప్రాంతాల ప్రజల ఆలోచనలకు ఆయా నాయకులు సభలో ప్రతిస్పందించాలని ప్రతి ఒక్కరూ బీ.ఏ.సీ.లో తమ అభిప్రాయం చెప్పారు. బీ.ఏ.సీ. సమావేశంలో ప్రధాన ప్రతిపక్షం ఒక సమాచారం కావాలని, వారితోపాటు ఇతర నాయకులు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాకు సమాచారం ఇవ్వండని ప్రభుత్వాన్ని కోరారు. తమరు కూడా ప్రభుత్వానికి సూచన ఇచ్చారు. మీరు పంపించిన సమాచారం ప్రభుత్వానికి అందింది. మీరు ఇచ్చిన సూచనపైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒకటి, రెండు రోజుల్లోగా మీ కార్యాలయానికి అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం దగ్గరున్న సమాచారాన్ని గౌరవ సభ్యులకు కూడా అందిస్తాం. దీని మీద పూర్తిగా చర్చించండి. సభలో అన్ని విషయాలు మనం మాట్లాడుకుందాం. దీని వల్ల లాభనష్టాలను బేరీజు వేసుకుందాం. రాష్ట్ర ప్రజల యొక్క అవసరాలు, ఏ ప్రాంతంలో ఏ విధమైన లాభం, నష్టం జరుగుతుందో దానిని సుదీర్ఘంగా చర్చించడానికి, ఒక నిర్ణయం తీసుకోడానికి అవకాశం ఉంటుంది. దయచేసి సహకరించమని, చర్చలో పాల్గొనమని అన్ని పక్షాల నాయకులకు, పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం శాసనసభ్యులకు, అలాగే వైఎస్సార్‌సీపీ శాసనసభ్యులకు కూడా నేను తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చర్చలో భాగస్వాములవ్వడానికి సభ్యులు సహకరించాలని, ఈ సభలో ముసాయిదా బిల్లుపైన చర్చ కొనసాగించడానికి అవకాశమివ్వాలని తమ ద్వారా ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: I request the Members to please co-operate. The Government has made an appeal, I request the Members to please co-operate.

చర్చలో పాల్గొందాం, దయచేసి కూర్చోండి. Please co-operate. I request the Members to please co-operate. I request all the Floor Leaders to please call back your Members. సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చోమనండి. దయచేసి చర్చలో పాల్గొనమనండి.

(అంతరాయం కొనసాగింపు)

Sri Vatti Vasantha garu on the discussion.

భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (మొదటి రోజు)

శ్రీ వట్టి వసంత కుమార్ (సాంస్కృతిక మరియు పర్యాటక శాఖా మంత్రి): అధ్యక్షా, ఎనిమిదిన్నర కోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయం చేసే నిమిత్తం గౌరవ రాష్ట్రపతి గారు నిర్దేశించిన ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుపై చర్చను ప్రారంభించే అవకాశాన్ని నాకు కల్పించినందుకు మీకు ప్రత్యేకించి నా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. భారత రాజ్యాంగానికి మూల స్తంభమైన ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా. . . . . .

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

established Constitutional democratic పద్ధతులకు విరుద్ధంగా, ప్రత్యేకంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వారిపై రుద్దబడుచున్న ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కొరకు పంపబడిన బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని ఇలాంటి అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా రెండుగా విడదీయడానికి ప్రయత్నిస్తున్నందువల్ల మిగిలిన రాష్ట్ర భాగం మొత్తం కూడా ఆర్థిక ప్రగతి, ఆదాయం, సదీజలాలలో పొందవలసిన వాటా, సాంఘీక, విద్య, ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల రంగాలకు సంబంధించి లెక్కించలేనంత తీవ్ర నష్టానికి బలవంతంగా గురవుతుంది.

(అంతరాయం)

MR.SPEAKER : The House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 1.35 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 09th January, 2014.)